తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం, 17.10.2024 | పేజీలు : 08
Follow :

# పకడ్బందీగా భూముల సర్వే

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి/ధర్మారం(జనంసాక్షి):** మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధించిన అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండల కేంద్రంలో పర్యటించారు.ధర్మారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఏపిఎం కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న రిన్నోవేషన్ పనులను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఖిలా వనపర్తిలోని ప్రభుత్వ భూములను సర్వే చేసి శని వారం వరకు అందించాలని, అనంతరం బొమ్మ రెడ్డి పల్లి గ్రామంలో ప్రభుత్వ భూముల సర్వే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. మండలంలోని కోర్టు కేసులు, ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మండలం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం, ఇతర మౌలిక వసతులు ఉండేలా చూడాలని లేనిపక్షంలో అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ధర్మారంలోని ఏపీఎం కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించడానికి గుర్తించిన భూమిని కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించి ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఆరోగ్య కేంద్ర నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ధర్మారం మండల తహసిల్దార్ మొహమ్మద్ ఆరిఫ్, మండల ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల

మిగతా 2లో..



## హైమాస్ లైట్ , ఓపెన్‌జిమ్‌ను ప్రారంభించిన పురుమల్ల

**కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్.**

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 16 (జనంసాక్షి) :** కరీంనగర్ రూరల్ మండలంలోని జూబ్లీనగర్ గ్రామంలో ఎస్ డి ఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ , హైమాస్ లైట్ ను బుధవారం రోజు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పాటుపడే పార్టీ అని ప్రజాపాలన లో అనేక సమస్యలను పరిష్కరిస్తుందని మీకందరికీ ఏసమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తె కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

**తంగళ్ళపల్లి అక్టోబర్ 16(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యతో పాటూ అన్ని మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. తంగళ్ళపల్లి మండలం కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రతీ తరగతి గదిలో విద్యార్థులకు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి. నాణ్యమైన భోజనం అందిస్తున్నారా, వసతులు ఎలా ఉన్నాయి. అనే వివరాలను జిల్లా కలెక్టర్ స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి గది భవనం పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో..





## ఉత్సాహంగా అలాయ్.. బలాయ్..

**క్యాతం వెంకటరమణ నిర్వహణలో విజయవంతంగా కార్యక్రమం**

**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్..**

**గోదావరిఖని, జనంసాక్షి:** బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి పోచం,మాజీ కౌన్సిలర్ బిజెపి సీనియర్ నాయకులు మేరుకు హనుమంతు గౌడ్, సహజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ, సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) బొంకూరి మధు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నటరాజ్ ,ఆప్యాయత అనురాగాలు ఆ లింగనం సోదర భావంతో, అలాయ్ బలాయి, కార్యక్రమం ఉత్సాహ,భరితంగా సాగింది.పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ (ఎస్వీ ఫంక్షన్ హాల్),సామాజిక ఐక్య వేదిక ఆధ్వర్యంలో అలాయి బలాయి కార్యక్రమం జరిగింది, సామాజిక ఐక్యవేదిక కన్వీనర్ క్యాతం వెంకటరమణ నిర్వహణలో జరిగిన మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి పోచం , సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు(గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) బొంకూరి మధు , బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్

మిగతా 2లో..



## మర్యాద పూర్వకంగా కలయిక

**జిల్లా రిజిస్ట్రార్ ఆడిట్ అధికారిని కలిసిన టిఎన్జీఓ సంఘం నాయకులు**

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 16 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లాకు బదిలీపై వచ్చిన డిస్టిక్ రిజిస్ట్రార్ ఆడిట్, కాంట్రిబ్యూటరీ పెన్షన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞని టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఆవరణంలో గల రిజిస్ట్రేషన్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చము ఇచ్చి, శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీఓ నాయకులందరూ కాంట్రిబ్యూటీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, టీజీఓ నాయకులు మడిపెల్లి కాళీ చరణ్ గౌడ్, జిల్లా సహాధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్, అర్బన్ అధ్యక్షులు సర్దార్ హర్మిందర్ సింగ్, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి నేరెళ్ల కిషన్, జిల్లా నాయకులు రమేష్ గౌడ్, నగేష్ గౌడ్, జలాలుద్దీన్ అక్బర్, లవ కుమార్, కరుణాకర్, రాజశేఖర్ మన్మీత్ సింగ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ నారాయణ పాల్గొన్నారు.

## బీసీల కుల గణన తప్పకుండా చేపట్టాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (జనం సాక్షి)** బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం బిసి సమగ్ర కుల గణన ప్రక్రియ దసరా కానుకగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మహాత్మ జ్యోతిరావు పూలే, మరియు అంబేద్కర్ విగ్రహానికి పుష్పాభిషేకం పూలదండలతో వేయాలన్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు కామారెడ్డి మున్సిపల్ దగ్గరలో ఉన్న మహాత్మా పూలే మరియు అంబేద్కర్ లకు పూలదండలతో మరియు



పుష్పాభిషేకం చేయడం జరిగినది అలాగే కామారెడ్డి జిల్లా మండల గ్రామ స్థాయిలలో కూడా పుష్పాభిషేకం చేయడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివ రాములు

మిగతా 2లో..

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యండి

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రైతులు.**

ఆర్మూర్, అక్టోబర్ 16 ( జనం సాక్షి):వరి కోతలు ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం రైతులకు శాపంగా మారిందని రైతు జేఏసీ నేత, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఇట్టేడి లింగారెడ్డి అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు.కొనుగోలు కేంద్రాలు లేక రైతులు వరి ధాన్యాన్ని తక్కువ ధరకు దళారులకు అమ్మి నష్టపోతున్నారని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.



ఎన్నికలవేళ వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి ప్రస్తుతం కేవలం సన్న రకానికి బోనస్ అని మాట మార్చారన్నారు. వరి ధాన్యానికి మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలకే దిక్కు లేదని, రైతులు వర్షానికి తడుస్తుందేమోనని భయానికి

మిగతా 2లో..



## ఉపాధి ఉద్యోగుల మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**జిల్లా అధ్యక్షులు నేదురి మధు**

కోనరావుపేట(జనంసాక్షి): మండల కేంద్రంలో జిల్లా ఉపాధి ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు నేదూరి మధు, ప్రచురణ కార్యదర్శి పశూల శేఖర్, ప్రధాన కార్యదర్శి హక్కునూరి చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి వెలిశాల నరేష్ వారి ఆధ్వర్యంలో కోనరావుపేట మండల ఉపాధి ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం నేదూరి మధు మాట్లాడుతూ... కోనరావుపేట ఫీల్డ్ అసిస్టెంట్ల నూతన కమిటీ అధ్యక్షులుగా తాళ్ళపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పి. సరిత, కోశాధికారి తాడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి పి. లింబయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు.జిల్లా కమిటీ నాయకులు, మండల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పరిసరాల పరిశుభ్రతపై కళా ప్రదర్శన



**కోనరావుపేట(జనంసాక్షి):**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కొనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య పూదూరు సంజీవ్ అంతర్పుల ఝాన్సీ లావణ్య కిన్నర శ్రీలత అనుముల శిరీష మరియు గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**పెద్దపల్లి,అక్టోబర్ 16(జనంసాక్షి) :**
జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తమ్మిన వేణి మల్లేశం ,తల్లి తమ్మడవేని భీమమ్మ ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, వారితో మాజీ ఎంపిటిసి ఇసారపు వెంకటేశం, నాయకులు కుంట రాజేశ్వర్ రెడ్డి,దామోదర్, తదితరులు ఉన్నారు.



## కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం..

**కార్పోరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్..**

**గోదావరిఖని, జనంసాక్షి:** ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు జీడికే 2, 2ఎ ఇంక్లైన్ గనులపై ఉజ్వల సింగరేణి- ఉద్యోగుల పాత్ర అనే కార్యక్రమం లో భాగంగా "బడా ఖానా" కార్యక్రమంతో కార్మికులకు సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఎమ్మెల్యే చొరవతో ప్రతీ గని పై బడా ఖానా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ మరియు 44వ డివిజన్ కార్పోరేటర్ ఎండీ ముస్తఫా అన్నారు.. బుధవారం రోజున జీడికే 2, 2ఎ ఇంక్లైన్ గనులపై కార్మికులతో బడా ఖానా కార్యక్రమం నిర్వహించారు.బొంతల రాజేష్, కార్పోరేటర్ ముస్తఫా మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు సకలజనుల సమ్మెలో భాగంగా దాదాపుగా 45 రోజులు విధులు బహిష్కరించి, పోరాటం చేయడం వలన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రం వచ్చిందని,సింగరేణి కార్మికుల పోరాటాన్ని, ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకున్న ఘటనలు అనేకమనిఉక్కుతో పాటు మిగతా ముడి నిక్షేపాలను తీసే టెండర్లలో సింగరేణి సంస్థ ముందు వరుసలో ప్రయత్నాలు చేస్తున్నదని, వీటితో పాటుగా సోలార్, థర్మల్ విద్యుత్ జలవిద్యుత్ రంగాలలో కూడా సింగరేణి ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని, సంస్థ మనగడ ఒ కార్మికుల సంక్షేమం కోసమే సింగరేణి వివిధ

## పత్తికి కనీస మద్దతు ధర

**– అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

పెద్దపల్లి,అక్టోబర్ 16(జనంసాక్షి) : ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే పత్తి పంటను కనీసం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో పత్తి కొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, మార్కెట్ లో నాణ్యమైన పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే

## అగ్రికల్చర్ ఆఫీసర్‌గా ఎంపికైన సిరిసేడు గ్రామవాసి సింధూజ

**జమ్మికుంట, అక్టోబర్16 (జనంసాక్షి):**
తెలంగాణ వ్యవసాయ సహకార శాఖలో 148 అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి టీఎస్పీఎస్సీ ఉద్యోగ ఎంపిక పరీక్ష నిర్వహించగా ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన గన్ను సింధూజ ఓపెన్ కేటగిరి లో 31 ర్యాంకు సాధించి వ్యవసాయ అధికారిగా ఎంపికై బుధవారం ధర్మపురి మండల వ్యవసాయ అధికారిగా నియామక పత్రం పొంది జిల్లా వ్యవసాయ కార్యాలయంలో రిపోర్ట్ చేశారు.సిరిసేడు కి చెందిన గన్ను శ్యామ్ సుందర్ - అరుణ ల కుమార్తె గన్ను సింధూజ మొదటి నుండి చదువులో ముందుండేది.తండ్రి గన్ను శ్యామ్ సుందర్ ఫర్టిలైజర్ షాప్ ద్వారా ఎంతో మంది రైతులకు సేవలను అందిస్తూ రైతులు పడే కష్టాన్ని స్వయంగా చూసి తన కూతురు సింధూజ ను ఎలాగైనా వ్యవసాయ అధికారిని చేసి రైతులకు సేవలందించాలనే దృక్పథంతో సింధూజను బిఎస్సి అగ్రికల్చర్ చదివించి పోటీ పరీక్షలకు తానే స్వయంగా తీసుకెళ్తూ ప్రిపేర్

## పనులు చేయించా.. పైగా ఆరోపణలా...

**– దేగాం మహిళా సంఘం ఎదుట ఎంపీటీసీ ధర్నా.**

ఆర్మూర్(జనంసాక్షి): ఆలూర్ మండలం దేగాం గ్రామ మహిళా సంఘం భవనం ఎదుట మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మణిదీపిక యాదగిరి బుధవారం టెంట్ వేసుకొని ధర్నా చేశారు.గ్రామంలోని మహిళా సంఘం శిథిలావస్థలో ఉండడంతో తాము చొరవ తీసుకొని ఎంపీ



రంగాలలో దేశవ్యాప్తంగా అడుగులు వేస్తున్నదని అన్నారు.కార్మికుల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా రాజ్ ఠాకూర్ గెలిచిన మొదలు ప్రజాపాలన కొనసాగిస్తూ కేవలం ఎనిమిది నెలల్లోనే రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని సింగరేణి జెన్కో సంస్థలు సంయుక్తంగా ప్రారంభిస్తున్నాయని అన్నారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అహర్నిశలు కృషి చేస్తూ, మంత్రి శ్రీధర్ బాబు సూచనల మేరకు ఆ దిశగా అడుగులు వేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని త్వరలోనే పై సమస్యలకు పరిష్కార మార్గాలు ఖచ్చితంగా చూపెడతామని కాంగ్రెస్ పార్టీ పక్షాన తెలియజేస్తున్నామని అన్నారు.అనంతరం కార్మికులు బొంతల రాజేష్, ఎండీ.ముస్తఫా ను శాలువాతో సత్కరించారు ఆ తర్వాత బడా ఖానాలో భాగంగా కార్మికులకు బోజనాలు వడ్డించి, సహపంక్తి భోజనాలు చేశారు.జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దూళికట్ట సతీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్రోజ్ మోహన్, పాకాల సాయికుమార్, గుండెటి శ్రీనివాస్, తదితరులతోపాటు గని మేనేజర్ అల్లావుద్దీన్, వివిధ కార్మిక సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



తక్కువగా రేట్ పలికితే వెంటనే సిసిఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.పత్తి 8 శాతం తేమ ఉన్నట్టయితే కనీస మద్దతు ధర రూ.7521/- ఉన్నదని. పత్తి రైతులు తమ పత్తిని తక్కువ ధరకు దళారులకు కానీ, మధ్యవర్తులకు కానీ, ఇతరులకు కానీ అమ్ముకోకుండా పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు సీసీఐ వారిచే ఏర్పాటు చేయబడిన జిల్లాలోని నాలుగు కొనుగోలు కేంద్రాలలో మాత్రమే అమ్ముకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.




చేపించేవాడు.సింధూజను పోటీ పరీక్షలకు హాజరయ్యేందుకు తీసుకెళ్తుండగా గూడూరు అంబాల గ్రామల మధ్య బస్సు యాక్సిడెంట్‌లో తండ్రి తన కళ్ళ ముందే మృతి చెందాగా గుండె నిబ్బరం చేసుకొని సింధుజ తన తండ్రి ఆశయాలను నిలబెట్టాలనే దృఢ సంకల్పంతో తను ఎలాగైనా అగ్రికల్చర్ ఆఫీసర్ కావాలనే లక్ష్యం తో నేడు వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించి తండ్రి ఆశయాలను నిలబెట్టింది..సింధుజ మాట్లాడుతూ భవిష్యత్తులో రైతులకు సేవలు అదించడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. సిరిసేడు గ్రామంలో మొట్టమొదటిసారి వ్యవసాయ శాఖలో ఉద్యోగం సాధించిన సింధుజను బంధువులు, విద్యాభిమానులు, గ్రామస్తులు అభినందించారు..



అరవింద్ తో మాట్లాడి రూ. 4 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ నిధులతో మహిళా సంఘం భవనానికి మరమ్మత్తులు చేయించిన కొందరు అనవసరంగా ఆరోపణలు చేయడాన్ని నిరసిస్తూ టెంట్ వేసుకొని ధర్నా చేశారు.మంజూరైన నిధులతో టైల్స్ వేసి పిఓపి, తలుపులు, కిటికీలు, జాలి గేట్లు చేయించి రంగులు వేయించినట్లు తెలిపారు.ఈ మరమ్మత్తులో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవని చెప్పారు.మహిళ సంఘాల వారికి సౌకర్యం గా ఉండాలనే ఉద్దేశంతో తానే చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించి పనులు చేయిస్తే కొందరు అనవసరంగా ఆరోపణలు చేసినందున వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దీక్ష చేపట్టారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యండి

దళారులకు తక్కువ ధరకే వరి ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని వాపోయారు.రైతాంగం పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతులను దళారుల చేతి నుండి కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు సోమ ఎర్రన్న,మగ్గిడి నర్సయ్య,గడ్డం భూమారెడ్డి, అకిడి శీను,రాంచంద్రపల్లి చిన్నయ్య పాల్గొన్నారు.

## ఉత్సాహంగా అలాయ్.. బలాయ్..

మెరుగు హనుమంతు, సహజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి శ్రీ కొంకటి లక్ష్మణ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కృష్ణయ్య, జిల్లా కో కన్వీనర్ శ్రీ దుబాసి బొందయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగారపు,రామస్వామి , రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ , ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, నటరాజ్ , బిఎస్ఎన్ఎల్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఏకు శ్రీనివాస్ గారు సామాజిక వేదిక ప్రధాన కార్యదర్శి కోడూరి రమేష్ , నేతకాని సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, అడ్వకేట్, రామ టెంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా భూముల సర్వే

పంచాయతీ అధికారి రమేష్, ఏపిఎం తులసీ మాత, ఏపిఓ రవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు**

గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.

## నాణ్యమైన విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించాలి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తగా 6 గదులు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. టాయిలెట్స్ మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి తరగతి గదుల్లో ఫ్యాన్లు, లైట్లు ఉండేలా చూడాలన్నారు. వంట చేస్తున్న తీరును పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. కాంపౌండ్ వాల్ చుట్టూ అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను వెంటనే శుభ్రం చేయాలని ఎం.పీ.ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ రాజు, ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ్, వెంకటేశ్వర స్వామి పాల్గొన్నారు.

## బీసీల కుల గణన తప్పకుండా చేపట్టాలి

అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సమగ్ర బీసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ గత ఆరు నెలలుగా అనేక ఉద్యమాలు చేపట్టడం ఇంకొక వైపు రాష్ట్ర హైకోర్టులో కేసు వేయడం జరిగిన తరువాత పోరాటానికి స్పందించి తెలంగాణ ప్రభుత్వం బీసీ సమగ్ర కుల గణన అధికారికంగా జీవో నంబర్ 18 విడుదల చేస్తూ తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ ఇది బీసీల పోరాట విజయంగా బుధవారం రాష్ట్రవ్యాప్తంగా మహనీయుల విగ్రహాలకు పుష్పాభిషేకం నిర్వహించాలన్నారు. జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, జిల్లా ఉపాధ్యక్షులు మోనాచారి, సిహెచ్ రాజయ్య, అల్వాల గోపాల్, ఎస్ సాయ గౌడ్, బహుజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఖ్యాతం సిద్ధ రాములు, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబు, జిల్లా అధ్యక్షులు గంగారం, ఎంబీసీ జిల్లా అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీను, రైతు సంఘం అధ్యక్షులు భూపాల్, ఎస్సీ ఎస్టీ ఉపకుల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పరశురాం, అడ్వకేట్స్ ఆజాద్, వేణు, ప్రసాద్, జిల్లా కార్యదర్శి ప్రవీణ్, మెరుగు రవి, హౌసుల బ్రహ్మం, అబ్దుల్ సలీం, మాజీ జడ్జి పాల్గొన్నారు.

# రెస్క్యూ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరచాలి

### డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉమేష్ ఏం సావర్కర్




**యైటీంక్లయిన్ కాలని అక్టోబర్ 16 (జనంసాక్షి) :** రెస్క్యూ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరచాలనిడైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉమేష్ ఏం. సావర్కర్ రెస్క్యూ సభ్యులకు సూచించారు. బుధవారం మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు రెండు రోజులపాటు నిర్వహించనున్న 53వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు అట్టహాసంగా ప్రారంభించారు. డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి.వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ రీజియన్-1 సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ చీఫ్ జడ్జీగా ఉమేష్ ఏం. సావర్కర్ హాజరై ముందుగా మైన్స్ రెస్క్యూ జండాను ఆవిష్కరించి, రెస్క్యూ సభ్యులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పోటీలకు సంభంచించిన డ్రా తీసి, పోటీలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. పోటీలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని ముఖ్య ఉమేష్ ఏం. సావర్కర్ అన్నారు. ఆనంతరం డైరెక్టర్ (పీఅండ్‌పీ) జీ. వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన సభ్యులను ఎంపిక చేసి ధన్‌బాద్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని, ఎలాంటి ఒత్తిడికి



లోనూ కాకుండా టిమ్ సభ్యులు తమ యొక్క ప్రతిభను కనబరచాలని తెలిపారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఎన్.నాగేశ్వర్ రావు, డిఎంఎస్ హెచ్ఆర్2, డా. జార్జ్ జాన్ ఏడిఎంఎస్ (ఓహెచ్) జ్ఞానేశ్వర్ డీడీఎంఎస్ హెచ్ఆర్3, వెంకన్న బానోతు డీడీఎంఎస్ హెచ్ఆర్2, కె.అప్పల నాయుడు డీడీఎంఎస్ నెల్లూర్, దిలీప్ కుమార్ డీడీఎంఎస్ మెకానికల్, రాజీవ్ వర్మ డీడీఎంఎస్ ఎలక్ట్రికల్, సనత్ కుమార్ పి. డీడీఎంఎస్ హెచ్ఆర్1, కమలేశ్ కుమార్ వర్మ, డీడీఎంఎస్ హెచ్ఆర్1 ప్రేమ్ కుమార్ డీడీఎంఎస్ హెచ్ఆర్2, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమములో కార్పోరేట్ జీఎం (సేఫ్టీ) చింతల శ్రీనివాస్, ఆర్జీ-2 ఏరియా జీఎం ఎల్.వి. సూర్యనారాయణ, రెస్క్యూ జీఎం కాంరెడ్డి .శ్రీనివాస్ రెడ్డి , ఆర్జీ-1 ఏరియా జీఎం లలిత్ కుమార్, ఎఎల్పీ జీఎం వెంకటేశ్వర్లు, సేఫ్టీ జీఎం కెహెచ్ఎన్ గుప్తా, ఎక్స్‌ప్లోజివ్ జీఎం డి. బైద్య, అధి కారుల సంఘం ప్రతినిధి పి.శ్రీనివాస్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎఐటియుసి, వైవి.రావు, ఐఎన్‌టీయూసీ సీనియర్ వైస్ ప్రసిడెంట్ పోగుల ధర్మపురి, ఎస్ఓటుజిఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, రెస్క్యూ సూపరింటెండెంట్ బింగి మాధవ రావు, మెడికల్ ఆఫీసర్స్, కిరణ్ రాజ్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దు

### సైదాపూర్ ఎస్సై సిహెచ్ తిరుపతి



**సైదాపూర్ అక్టోబర్ 16 (జనం సాక్షి)** సైదాపూర్ మండల కేంద్రం లోని వెంకేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ మత్తు మైకంలో ఏం చేస్తారో కూడా తెలియదు సమాజంలో మత్తు ప్రభావం తీవ్రంగా ఉంటుందని సైదాపూర్ ఎస్సై సిహెచ్ తిరుపతి హెచ్చరిం చారు. బుధవారం మండల కేంద్రంలోని వెన్కేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి విలువైన సమయాన్ని మత్తు మైకంలో బానిస కావద్దన్నారు. అత్యంత ముఖ్యమైన మత్తు బానిసత్వా నికి దూరంగా ఉండాలనీ చాలా చోట్ల విద్యా దశలోనే పాఠశాలలు, కళాశాలల్లో ఇటీవల మత్తు పదార్థాలకు అలవాటు అవుతున్నారని మత్తుకు బానిసగా మారితే అలవాటును మార్చుకోలేరనీ వివరిం చారు. అందుకే బానిస కాకూడదనీ ఉన్నత భవిష్యత్తు నాశనానికి కొనితెచ్చుకోవద్దాను. ఉన్నత చదువులు, ఉన్నత భవిష్యత్తు పతనానికి మత్తు కారణమౌతుందని ఆరోగ్యంగా బలహీన పడుతూ జీవిత కాలం తగ్గుతుందన్నారు. మత్తుకు బానిసలైన మిత్రులు తమతోటి మిత్రులను కూడా బానిసలను చేస్తు మత్తు మైకంలో అరాచకాలు చేయడం కారణంగా కేసులు తప్పవన్నారు తద్వారా ఉన్నతి స్థితికి అవరోధాలు ఏర్పడతాయని మంచి విద్యార్థి దశను మత్తుకు బానిసల కానివ్వకండి. పేరెంట్స్ కష్టపడుతు న్నారు. వారి కలలు నెరవేర్చడంబాధ్యతను గుర్తించా లన్నారు. ఉన్నత లక్ష్యం ఎంచుకుని లక్ష్యసాధనలో ముందుకు వెళ్ళండి. సక్సెస్ జీవితాన్ని కోరుకోవాలి అవలక్షనాలకు దూరంగా ఉండండి. చదువు పైన జ్యాస పెట్టండి. చెడు వ్యసనాలు, దురలవా ట్లకు దూరంగా ఉండండనీ ఆయన హితబోధ చేశారు. విద్యార్థి దశలోనే నేరాలు, చేయడం బాల్యంలోనే వాహనాలు నడపడం, ప్రేమ ముసుగులో బాలికలను ఏడిపించడం, అసభ్యంగా ప్రవర్తించడం నేరమని కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నర్మెట రగురాములు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేత్రధాత సంస్మరణ సభ నేత్ర దానం పై అవగాహన



**సైదాపూర్ మండలం,అక్టోబర్ 16 (జనం సాక్షి)** దుద్దెనపల్లి గ్రామ వాసి ఠాకూర్ రమేష్ సింగ్ 46 తేదీ 6 అక్టోబర్ 2024 రోజు మరణి ంచగా,సమాజ హితం కోరి కుటుంబ సభ్యులు భార్య మంజుల ,కుమార్తెలు అర్చన, అఖిల, అన్విత సహకారంతో, నేత్రదానం చేసే ఇద్దరి అందులకు చూపునిచ్చారు, నేత్ర వైద్య విద్య కు తోడ్పడినారు వారి ఇంటి యందు దశదిన కర్మకాండ కార్యక్రమంల అనంతరం, “” తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఉమ్మడి వరం గల్ జిల్లా ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించి ,గొప్ప త్యాగం చేసిన కుటుంబ సభ్యులకు శాలువాతో సత్కరించి, నేత్రదాన అభి నందన పత్రం అందజేసి ప్రత్యేక ధన్యవాదములు, కృతజ్ఞతలు, తెలిపారుదశదిన కార్యక్రమమునకు వచ్చిన బంధుమిత్రులందరికీ నేత్ర దానంపై అవగాహన కల్పించారు మనమందరం కూడా వీరిని బాధ్యతగా భావించి నేత్ర శరీర దానం చేసే జీవితాలను సార్ధకం చేసుకుందామని అసోసియేషన్ప్రతినిధులు అవగాహన కల్పిస్తూ బంధుమిత్రులను కోరారు. వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 8790548706,9441454286, . ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు అసోసియేషన్ అధ్యక్షులు కె మల్లారెడ్డి, , ప్రధాన కార్యదర్శి కే శంకర్రావు సలహాదారు,దళపతి సలహాదారు గార్లు పాల్గొన్నారు.

# ఖని టూటౌన్ మహిళా ఎస్సైగా పదవీ బాధ్యతలు

## సీఐని కలిసి పూల బోకేను అందజేసిన సోనియా



**యైటీంక్లయిన్ కాలని అక్టోబర్ 16 (జనంసాక్షి) :** గోదావరిఖని టూటౌన్ మహిళా ఎస్సైగా అపాసు సోనియా బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆనంతరం సీఐ ఎన్. ప్రసాద్‌రావును ఆమె కలిసి పూలబోకేను అందజేసి జాయినింగ్ లెటరును అంద జేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విధు లనుసక్రమంగా నిర్వహిస్తు,కేసులనుత్వరితగతినపరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు.

# రైతులను రాజులుగా చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (జనంసాక్షి).** వేముల వాడ అర్బన్ మండలంలోని రుద్రవ రం గ్రామంలో ప్రాథమిక వ్యవసా య సహకార సంఘం నూతన భవనాని బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములోరైతులను రాజులుగా చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు .రైతులకు సహకార సంఘాల ద్వారా లబ్ది చేకూర్చుడానికి వాణిజ్య బ్యాంకులతో సమానంగా సహకార సంఘాలు ఎంతో తోడ్పాటు అందిస్తున్నాయన్నారు.సహకార బ్యాంకుల ద్వారా గ్రామాల్లో ఉపాధి మార్గాలను ముందుకు తీసుకపోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.బ్యాంక్ చైర్మన్ లు అంకిత భావంతో పని చేయడం వల్లే సహకార బ్యాంక్లు ఈ స్థాయికి ఎదిగాయని,వాణిజ్య బ్యాంక్ లతో ధీటుగా పోటీ పడి సహకార బ్యాంక్లు ముందుకు వస్తున్నాయన్నారు.రైతులకు స్వల్పకాలిక ,దీర్ఘకాలిక రుణాలు ఇస్తూ బాసటగా ఉంటున్నారన్నారు.ముంపు గ్రామాల్లో ఉపాధి మార్గాలకు ప్రభుత్వం చిత్త శుద్దితో ఉందని,ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి అధికారులతో పలు సమావేశలు ఏర్పాటు చేసమన్నారు.గతంలో ముంపు గ్రామాల్లో బస చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముంపు గ్రామాల సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు.త్వరలోనే వాటికి పరిష్కారం లభిస్తుందని,రైతులందరూ సహకార బ్యాంకులను సద్వినియోగం చేసుకోవా లన్నారు.ఈ కార్యక్రమంలో సహాకర సంఘం బ్యాంకు అధ్యక్షులు, డైరెక్టర్లు, రైతులు ,గ్రామస్తులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పెద్ద కొడప్గల్ 16 అక్టోబర్ (జనం సాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని సొసైటీ వద్ద, కాస్లా బాద్ రైతు వేదిక వద్ద బుధవారం దొడ్డు రకం వరి కొనుగోలు కేంద్రాన్ని అధికారులు, ప్రజాప్రతి నిధులు ప్రారంభించారు. గ్రేడ్ ఏ రకానికి 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300 రూపా యలు తో కొనుగోలు చేయనున్నట్లు కార్యదర్శి సందీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ్, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, కార్యదర్శి, నాయకులు, రైతులు ఉన్నారు.

## రక్తదాన శిబిరానికి షబ్బీర్ అలీని ఆహ్వానించిన ప్రతినిధులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (జనం సాక్షి)**మెగా రక్తదాన శిబిరానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ని ఆహ్వానించారు.తలసేమియా వ్యాధితో బాధపడు తున్న చిన్నారుల కోసం కామారెడ్డి జిల్లా కేంద్రం లోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో ఆదివారం నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు లు మహమ్మద్ షబ్బీర్ అలీ ని ఆహ్వానించడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తం దొరకకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారని వారి ఇబ్బందులను తొలగించడానికి ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, యువత రక్తదానానికి ముందుకు రావాలని,రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు.రక్తదానం చేయాలనుకున్న వారు 9492874006 నెంబర్ ను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో తలసేమియా సికిల్ సెల్ సొసైటీ నిర్వాహకులు కోటపాటి రత్నావళి,కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,,కామారెడ్డి జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పప్పుల రాజేంద్రప్రసాద్, లు పాల్గొన్నారు.

# సీఎంఆర్ ఆఫ్ చెక్కుల పంపిణీ



**గంభీరావుపేట అక్టోబర్ 16 జనం సాక్షి** గంభీరావుపేట మండల లోని సముద్రలింగాపూర్ గ్రామంలో మల్లారపు.ప్రవళిక రాజు లకు రూ:60,000 వేల సిఎంఆర్ఎఫ్ మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కూరెల్లి .రామ చంద్రం చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను దశల వారిగా అమలు చేస్తుంది, ఎందరో అనారోగ్యంతో దవాఖానలల్లో ఖర్చుల పాలై బాధపడు తున్న వారికి ఆర్థికంగా సీఎంఆర్ఎఫ్ ఇస్తూ, అత్యవసర వైద్యసే వలకు సకాలంలో ఎల్ వో స ఇవ్వడం, ఇటీవల ఇదే గ్రామంలో ఎర్ర. ఎల్లాగౌడ్ భార్యకు 3లక్షల ఎల్ఓసి పార్టీ జిల్లా ఇంచార్జి కె కె. మహేం దర్ రెడ్డి, ప్రభుత్వ విప్ జిల్లా పార్టీ అధ్యక్షుడు అది.శీనన్న లు అడిగిందే తడవుగా వెంటనే చొరవ తీసుకుని ఇప్పించడం జరిగింది, ఇలా సామాన్యులకు మేమున్నాం అనే భరోసాను కలిగించడం జరుగుతుంది,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,చీఫ్ విప్ మహేష్ కుమార్ గౌడ్ గార్లు ప్రభుత్వంను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ,అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారు గ్రామాల్లో ఎలాంటి అవినీతికి తావు లేకుండా స్వచ్ఛందంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆర్హులైన ప్రతి గడపకు చేరేవిదంగా పార్టీ కార్యకర్తలు అధిష్టానం నిర్ణయం ప్రకారం నిస్వార్థంగా పని చేస్తూ,పార్టీ ప్రతిష్టకు పాటుప డుతు, ప్రజల్లో మమేకమై పని చేయాలని హమీద్ ఈ సందర్భంగా తెలుపడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మెహన్, వివిధ హొదల్లో ఉన్న గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆలూరు పాల ఉత్పత్తి దారులకు బోనస్ పంపిణీ



**రాయికల్ అక్టోబర్16(జనం సాక్షి):** కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలోని రాయిక న్ మండలంలోని ఆలూరు సంఘంలో బోనస్ పంపిణీ 1/4/2023 నుండి 31/3/2024 వరకు ఒక్క సంవత్సరం పాలు పోసిన రైతులకు లీటరు ఒక్కం టికి ఎనభై పైసలు పంపిణీ జరిగింది .మొత్తం సేకరణ లీటర్లు 47289 మొత్తం పంపిణీ రూపాయలు 37980సంఘా సభ్యులు మొత్తం 125 కాగా అందులో సంఘా నికి పాలు పోసిన సభ్యులు 90 మంది సభ్యులకు పంపిణీ చేయడం జరిగింది.అధ్యక్షులు మేక్కొండ రాంరెడ్డి, సూపర్వైజర్ భారతపు రాజేష్,వేతన కార్యదర్శి లక్కం మహేష్,పిట్టల శివ,రైతులు లైశెట్టి సాయన్న,పెద్దిరెడ్డి మల్లారెడ్డి,లింగన్న,నర్సారెడ్డి రైతులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

### పశువుల రక్షణకు ప్రభుత్వం ఉచితంగా టీకాల పంపిణీ



**పిట్లం,అక్టోబర్16,(జనం సాక్షి)** జీవా లకు వచ్చే గాలికుంటు వ్యాధిపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి అని పశువైద్యధికారి పి.సంతోష్ అన్నారు.ఈ కార్యక్రమం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్య ంలో జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధి లోని కారేగాం గ్రామంలో బుధవారం 86ఆవులు,121గేదెలకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు జీవాలకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయిస్తుంది అని,రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో గోపాలమిత్ర పండరి,కార్యాలయ సబార్డినేట్ గణపతి,రైతులు పాల్గొన్నారు.

## కేయూ దూరవిద్య అడ్మిషన్లకు అక్టోబర్ 30 కి పొడిగింపు

### దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వడ్లూరి రామచంద్రం



**గోదావరిఖని, జనం సాక్షి:**కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్య కేంద్రం అందిస్తున్న డిగ్రీ, పీజీ , డిప్లమా కోర్సులు ,లైబ్రరీ సైన్స్,మాస్టర్ ఆఫ్ జెర్నలిజం.హెచ్ఆర్ఎం. సైకాలజీ,డిప్లమా ఇన్ కంప్యూటర్స్, యోగ, యోగ,పీజీలో సైన్స్ కోర్సులు. అక్టోబర్ 30 వరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఒక ప్రకటనలు తెలిపారు.ఆఫ్లైన్లో, ఆన్లైన్లో కూడా అడ్మిషన్లకు అవకాశం కలదని,అలాగే సింగరేణి ఉద్యోగస్తులకు,ఎన్టిపిసి, ఆర్ ఎఫ్ సి ఎల్, ఉద్యోగులకు మంచి అవకాశం కలదని పేర్కొన్నారు. మిగతా వివరాలకు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 834138500. సంప్రదించగలరని తెలిపారు. అలాగే మంచిర్యాల,లక్షట్ పేట,శ్రీరాంపూర్,, సుల్తానాబాద్, మంథని వారికి కూడా సువర్ణ అవకాశమని తెలిపారు.

## అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి



**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 16 (జనంసాక్షి)** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో వివిధ శాఖల్లో జరుగుతున్న అవినీతి పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమి షనర్ చాహత్ వాజ్పేయి, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ గౌతం కు బుధవారం డిప్యూటీ మేయర్ చల్లా సరూప రాణి హరి శంకర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో సీఎం అస్యూరెన్స్ పనులను అసంపూర్తిగా వదిలేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, అలాగే కార్పొరేషన్ లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న కొందరి కార్మికుల నుంచి డబ్బులు తీసుకున్నారని, అలాగే కాంట్రాక్టులకు బిల్లులు చెల్లింపులో కమిషన్లు తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు వివరించారు. 103 కోట్లతో చేపట్టిన పనులు పూర్తిస్థాయి చేయలేదని వినతిపత్రంలో వివరించారు. కాంట్రాక్టు పద్ధతిలో ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా మున్సిపల్ శాఖలోని కొందరు అధికారులు డబ్బులు తీసుకొని నియమించారని పేర్కొన్నారు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడంలో కమిషన్లు తీసుకుంటున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని విన్నవించినట్లు చెప్పారు.

## వృధాగా పోతున్న త్రాగు నీరు

**పెద్ద కొడప్గల్ 16 అక్టోబర్ (జనం సాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో బుధవారం పలు వాటర్ ట్యాంకుల వద్ద నీళ్లు వృధాగా పోతూ దర్శనమిచ్చాయి. గత కొన్ని రోజులుగా నల్లాల నుండి, ట్యాంకుల నుండి నీళ్లు వృధాగా పోతున్న పట్టించుకునే నాథుడే లేదు. ప్రస్తుతానికి మండలంలోని పలు గ్రామాలకు సరిపడ తాగునీరు లేక అవస్థలు పడు తుంటే ఇక్కడ మాత్రం నిరంతరం వృధాగానే పోతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి నీటి వృధాను అరికట్టాలని, నీటి తొట్టెలను శుభ్రం చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు పంపిణి



**రామగుండం, జనం సాక్షి:**అంతర్గం మండలంలోని గోలీవాడ గ్రామ ంలో బుధవారం. మండల పశువైద్యాధికారులు గ్రామంలోని 348 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. అనంతరం పశు పోషణ. వ్యాదుల నివారణ తదితర విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. వారం రోజులపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తామని రైతులు తమ తమ పశువులకు టీకాలు వేయించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి పల్లె ప్రసాద్. సిబ్బంది చంద్రశేఖర్. నర్సయ్య. తిరుపతి. సంజీవ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నా ఆటో ప్రయాణికుల భద్రతపై అవగాహన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (జనం సాక్షి)**కామారెడ్డి ఎస్పీ ఆదేశాల మేరకు నా అటో బద్రత మరియు ప్రయాణికుల భద్రత అనే కార్యక్రమం పై బుధవారం అవగాహన కల్పించారు. కామారెడ్డి రూరల్ సర్కిల్ పరిధిలోని దేవనపల్లి,మాచారెడ్డి, రామారెడ్డి, పోలీస్ స్టేషన్లో ఉన్నటువంటి ఆటో డ్రైవర్లకు స్థానిక గెలాక్సీ ఫంక్షన్ హాల్ లో కామారెడ్డి డిఎస్పీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అందరికీ ట్రాఫిక్ రూల్స్, ప్రయాణికుల పట్ల వారి బాధ్యత అదేవిధంగా వ్యక్తిగత ఇన్సూరెన్స్ ఆటో ఇన్సూరెన్స్ మరియు చేయకూడనివి చేయాల్సిన బాధ్యతల గురించి అదేవిధంగా పోలీసులతో ఆటో డ్రైవర్లు సమాచారం ఇచ్చి సహాయం పొందే విషయం కూడా వివరించడం జరిగింది.మరి ముఖ్యంగా ప్రతి ఆటోకి ఒక క్యూఆర్ కోడ్ మరియు అదే విధంగా వ్యక్తిగత ఇన్సూరెన్స్ రెండు సంవత్సరాల వరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నామని ఇట్టి విషయమై ఆటో డ్రైవర్లు తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో వారి యొక్క పూర్తి వివరాలు మరియు వెహికల్ సంబంధించిన డాక్యుమెంట్స్ ఇచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని ఈ సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో కామారెడ్డి రూరల్ సీఐ రామన్, దేవనపల్లి ఎస్ఐ రాజు, రామారెడ్డి ఎస్ఐ నరేష్, మరియు మూడు మండలాలకు సంబంధించిన సుమారు 150 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన పథకం కింద చెక్కుల పంపిణీ



**గంభీరావుపేట అక్టోబర్ 16 జనం సాక్షి**మండలంలో ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన పథకం కింద ఇటీవల మరణించిన లబ్ధిదారులైన మూడ్ సత్తయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ నికి రెండు లక్షల రూపాయల చెక్కును అందించిన కోడూరి రవీందర్రావు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ బ్యా ంకులో ప్రతి ఖాతాదారుడు భీమా పథకాన్ని చేసుకోవాలని సూచి ంచారు ఈ కార్యక్రమంలో మేనేజర్ మరియు డైరెక్టర్ పాల్గొన్నారు

# డైరెక్టర్



**రామగిరి, జనం సాక్షి:** రామగుండం-3 ఏరియా లోని ఓసిపి-2 ఉపరితల గనిని బుధవారం లిడైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ మరియు పా జి.వెంకటేశ్వర రెడ్డిలి సందర్శించారు. వారు వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తీసుకుంటున్న భద్రత చర్యలు, ప్రణాళికల వివరాలను లిఆర్.జి-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు డైరెక్టర్ కి వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఓ.బి (మట్టి వెలికితీత) కాంట్రాక్టు కంపెనీవారు రోజువారి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, నీరు నిలవకుండా తగు చర్యలు చేపట్టాలని,బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. వారితో పాటు ఇంచార్జ్ ప్రాజెక్ట్ అధికారి జె.రాజశేఖర్,ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్, సర్వే అధికారులు తోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

## రెండు,మూడు నెలల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయండి

### ఏఐటీయూసీ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ పిలుపు



**సుల్తానాబాద్,అక్టోబర్ 16(జనం సాక్షి) :** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నిర్మాణ మహాసభలు డిసెంబర్ 22న హైదరాబాదులో జరుగుతున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో మధ్యాహ్న భోజన వర్కర్స్ ను ఐక్యం చేయడానికి యూనియన్ బలోపేతంకై కృషి చేయాలని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుధవారం కడారిసునీల్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం వర్కర్ సమస్యలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ప్రభుత్వాలు పరిపాలన ప్రజాప్రతినిధులు మారినా,మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ సమస్యలు మారడం లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన వర్కర్స్ కు ప్రతినెల 10 వేల రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పేదరికంలో ఉన్న బడి ఈడు పిల్లలను బడికి పంపే ఉద్దేశంతో నిరక్షరాస్యత నిర్మూలించి అక్షరాస్యత పెంచడం కోసం మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ ఎంతో కృషి చేస్తున్నారని ప్రభుత్వం వారిని గుర్తించాలని కోరారు. విద్యాశాఖ మధ్యాహ్న భోజనంకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.పెద్దపల్లి జిల్లా 14 మండలాల్లో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నిర్మాణం విస్తరణ బలోపేతం కై మహాసభలు జరిపి జిల్లా మహాసభలకు సన్నద్ధం కావాలని సమస్యల పరిష్కారం కు యూనియన్ బలోపేతమే మార్గదర్శకం అని అన్నారు. మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ ఐక్యంగా పెద్దపల్లి జిల్లాలో బలోపేతంకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు పెండింగ్ లో ఉన్న మూడు నాలుగు నెలల. బిల్లులు వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.డిసెంబర్లో తదనంతరం సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రభుత్వమే స్పందించకపోతే తెలంగాణ రాష్ట్రంలో దీర్ఘకాలిక సమ్మెకు యూనియన్ పిలుపు నిచ్చే ఆలోచన ఉంటుందని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ హెచ్చరించారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### పెండింగ్ స్కాలరుషిప్పులు విడుదల చేయాలి
### ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్



**పెద్దపల్లి,అక్టోబర్ 16(జనంసాక్షి) :** పెండింగులో ఉన్న రూ.7వేల 5వందల కోట్ల ఫీజు రీఎంబరుమెంట్, స్కాలరుషిప్పులు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుదవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజశేఖర్ మాట్లాడుతూ, యేళ్ళ తరబడిగా ఫీజు రీ ఈంబర్సుమెంటు, స్కాలరుషిప్పులు విడుదల చేయని కారణంగా విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి యేడాది కావొస్తున్నా పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తోందని మండపడ్డారు. రీఎంబరుమెంట్, స్కాలరుషిప్పులు విద్యార్థుల హక్కని, వాటిని ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తోందని ధ్వజమెత్తారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతు న్నాయ న్నారు. ప్రభుత్వాలు మారుతున్నా, విద్య వ్యవస్థ తీరు మారడం లేదని నిస్సహాయత వ్యక్త పరిచారు. బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు. లేనియెడల విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని రాజశేఖర్ స్పష్టం చేశారు.

## ఫుట్ బాల్ జట్టుకు ఎంపికైన ట్రినిటీ విద్యార్థులు




పెద్దపల్లి,అక్టోబర్ 16(జనంసాక్షి) : పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటీ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు ఎస్ జి ఎఫ్ అండర్ (14) విభాగంలో ఫుట్ బాల్ సెలక్షన్ లో జే ఆర్య, వి.కృష్ణ మనోహర్, ఎంపికయ్యారు. ఈనెల 20న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలు గోదావరిఖని (8వ కాలనీలో) జరగనున్నాయి. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డిప్రశాంత్ రెడ్డిప్రిన్సిపాల్రత్నమాల,బెహరా,అధ్యాపకబృందం, అభినందించారు.

## ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ అధికారులు



**రామగుండం, జనం సాక్షి:** అంతర్గం మండలంలోని రాయదం డి గ్రామంలోని శ్రీ శ్రీ స్వయంబు చిలుకల రామేశ్వర స్వామీ ఆలయాన్ని బుధవారం. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు సందర్శించారు. ఆలయ ఆవరణ. ఆలయ పరిసరాలను పరిశీలించి ఆలయ స్థితిగతులు తెలుసుకున్నారు. ఆలయానికి చుట్టు ప్రహవారిగోడ నిర్మాణం. రాజగోపురం. ఆలయ ముఖాద్వారం వద్ద ఆర్చి నిర్మాణంతోపాటు. ఆలయ పైకప్పు మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. వీటి నిర్మాణం కోసం రూ 50 లక్ష్యల వరకు నిధులు అవసరమని.ఆలయ అభివృద్ధి విషయమై నివేదిక తయారు చెసి ప్రభుత్వానికి అంచనాలు పంపిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మాణిక్యం కుమార్. గ్రామస్తులు మేడి ఓదెలు. సాదుల సాధానందం. కునారాపు సురేష్. తదితరులు ఉన్నారు

## విధులలో చేరిన విద్యుత్ ఉద్యోగులు



**రామగిరి, జనం సాక్షి:**కమాన్ పూర్ మండలంలో బుధవారం పలువురు ఎన్.పి.డి.సీ.ఎల్ విద్యుత్ ఉద్యోగులు విధులలో చేరారు. ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో భాగంగా వీరందరూ బదిలీపై వచ్చారు. బేగంపేట సెక్షన్ పరిధిలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్ (రామగిరి), లైన్ ఇన్స్పెక్టర్ లు ఏ.నాగరాజు (ముస్త్యాల), జి నవీన్ కుమార్ (బేగంపేట్), లైన్ మెన్ లు బి.శివకుమార్ (రామగిరి), సిహెచ్ రాజేందర్ (ముస్త్యాల), ఏ శ్రీనివాస్ (కల్వచర్ల), వి.రమేష్ (బేగంపేట), అసిస్టెంట్ లైన్ మెన్ లు ఏం.నాగరాజు (సుందిల్ల), జే.రాజేష్ ( ముస్త్యాల) లు రత్నాపూర్ సబ్ స్టేషన్ లో సబ్ ఇంజినీర్కమ్మరికుంట సతీష్ ను కలిసి విధులలో చేరారు.లైన్ మెన్ లు కలవేన. ఓదేలు (టౌన్) , బి.నాగరాజు (జులపల్లి), ఎల్.ఏం. ఓ లు పి.రఘుపతి రెడ్డి, జే.శ్రీధర్ బాబు, అడిషనల్ లైన్ మెన్ ఏం.శ్రీనివాస్ (టౌన్), సి జూనియర్ లైన్ మెన్ పి.వెంకట స్వామి (పెంచికల్ పేట)లు విధులలో చేరారు.

## జిల్లాలో ఈవెంట్ మేనేజ్మెంట్ కార్యక్రమాలు ప్రారంభించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (జనం సాక్షి)**జిల్లాలో ఈవెంట్ మేనేజ్ మెంట్ కార్యక్రమాలను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లో ఈవెంట్ మేనేజ్ మెంట్ కోర్స్ ను పది రోజుల పాటు శిక్షణ పొందిన ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, జిల్లాలో ఈవెంట్ మేనేజ్మెంట్ కార్యక్రమాలను నిర్వహిస్తూ పురోగతి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, డిపిఎం రమేష్ బాబు, ఏపిఎం మొయిన్, సీసీ విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు
### అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు



**సుల్తానాబాద్,అక్టోబర్ 16( జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని పూసాలగ్రామానికి చెందిన స్వర్గీయ. మమత గత కొద్ది సంవత్సరాల క్రితం మరణించడం జరిగింది తండ్రి వెంగళ తిరుపతి గత 20 రోజుల క్రితం మరణించడంతో వారి ఏకైక కూతురు అయిన వెంగళ హర్షిత చిన్నారి అనాధగా మిగిలినది. తనకు మిర్యాలగూడలోని జేఎన్టీయూసీలో ఇంజనీరింగ్ కు సీటు రావడంతో కడు నిరుపేద కుటుంబంలో ఉన్న తను ఉన్నత చదువుల కోసం చదువుకోవాలని ఆశతో యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ ని ఆశ్రయించగా తాను తక్షణమే స్పందించి సుల్తానాబాద్ పట్టణం గాంధీనగర్ కు చెందిన సామాజిక కార్యకర్తలు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులకు విషయం తెలపగా ఈ సంవత్సరానికి 10,000 రూపాయలు.మూడు సంవత్సరాలకు సంవత్సరానికి 5000 రూపాయల చొప్పున అందిస్తామని ప్రస్తుతం పదివేల రూపాయలు ఈ సంవత్సరానికి అందించడం జరిగింది . చిన్నారి సరస్వతికి హర్షితకు చదువుకోవడం కోసం తను ఉండడం వసతి కోసం తన ఖర్చుల నిమిత్తమై మనసున్న మహారాజులు పెద్ద మనసుతోటి వీలైనంత వరకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. హర్షిత గూగుల్ పే ఫోన్ పే నెంబర్.8309778260కు వీలైనంతవరకు సహాయం అందించి చిన్నారికి మనందరం ఉన్నాము అని భరోసా కలిగిస్తూ ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పూసాల గ్రామానికి చెందినవడ్నాల రమేష్,వెంగళ స్రవంతి రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,అక్టోబర్ 16 (జనంసాక్షి) :** ఎలిగేడు మండలం బురహాన్ మియా పేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ గోదాల శ్రీనివాస్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గోదాల శ్రీనివాస్ రెడ్డి మృత దేహానికి పూలమాలలు వేసినివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. గోదాల శ్రీనివాస్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని మంచి నాయకున్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీనివాసరెడ్డి కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే విజయ రమణారావు స్పష్టం చేశారు.

## కబ్జాకు గురైన భూమిని కాపాడాలని తహసిల్దార్ కు వినతిపత్రం
### వినతిపత్రం అందించిన ధర్మ సమాజ్ పార్టీ జిల్లాకార్యదర్శి సతీష్

**సుల్తానాబాద్,అక్టోబర్ 16(జనంసాక్షి) :** మండలంలోని రాముని పల్లి గ్రామంలో సర్వేనెంబర్ 288లో దాదాపు 20 గుంటల భూమిని కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ధర్మ సమాధి పార్టీ జిల్లా కార్యదర్శి ఆవునూరి సతీష్ బుధవారం తాసిల్దార్ మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. భూమి చుట్టూ ఏర్పాటుచేసిన కంచెను వెంటనే తొలగించాలని వినతిపత్రంలో ఆవునూరి లేనియెడల ఆందోళన కార్యక్రమాలను చేస్తామని హెచ్చరించారు.

## గుడుంబా విక్రయిస్తున్న పలువురు అరెస్ట్
### తహసిల్దారు వద్ద బైండోవర్



**సుల్తానాబాద్,అక్టోబర్ 16(జనంసాక్షి) :** గుడుంబా విక్రయిస్తున్న ఇరువురు వ్యకులను అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ముందు బైండోవర్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్, ఎస్సై కె ఎస్ ఎస్ ఎన్ రాజు, లు తెలిపారు. మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీకి చెందిన బండారి స్వాతి, వడ్డెర కాలనీ శాంతినగర్ కు చెందిన కోట స్వరూప, గతంలో గుడుంబా విక్రయించగా అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు తహసిల్దార్ ముందు హాజరు పరచడంతో మరోసారి గుడుంబా విక్రయించమని ఒప్పుకొని , మళ్లీ గుడుంబా విక్ర యించడంతో బుధవారం ఇరువురిని అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ముందు హాజరుపరచగా విక్రయ దారులు ఇరువురిని మందలించి గతంలో చేసిన తప్పిదం మళ్లీ చేయడంతో వారిని రిమాండ్ తరలించాలని ఆదేశించడంతో ఎస్సై రాజు, కరీంనగర్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

## అప్పుల బాధతోమానేరులో పడి వ్యక్తి మృతి



**గంభీరావుపేట అక్టోబర్ 16 జనం సాక్షి** గంభీరావుపేట మండలంలోని నర్మాల గ్రామం మానేరులో పడి వ్యక్తి మృతి చెందాడు ఎస్సై శివ కుమార్ వివరాలు ప్రకారం గుండ్లపల్లి ప్రకాష్ వయసు50 సం. కులం పద్మశాలి ఈసాయిపేట గ్రామము మాచారెడ్డి మండలం కామారెడ్డి జిల్లా మృతుని భార్య వివరాలు ప్రకారం ఇతడు కూలి పని చేసుకొని బతికేవాడని రెండు సంవత్సరాల క్రితం వేల్పుగొండ గ్రామానికి వచ్చి జీవిస్తున్నాము నా భర్త ప్రకాష్ ఇటీవల కూతురి వివాహం కొరకు తెలిసిన వారి దగ్గర కొంత అప్పులు చేసినాడు నా భర్త గత సంవత్సరం నుండి చేసిన అప్పులు ఎలా తీర్చాలంటూ బాధపడుతుండేవాడు నిన్నటి రోజు అనగా మంగళవారం ఉదయం 6 గంటలకు ఇంటికి రాకపోతే అతని కోసం వెతుకుతూ ఉండగా బుధవారం ఉదయం 10:30 నిమిషాలకు గంభీరావుపేట మండలంలోని నిర్మాల గ్రామంలోని డ్యాం వద్ద నా భర్త బట్టలు చొక్కా చెప్పులు కనబడగా చెరువులో చూసేసరికి నా భర్త నీటిలో తేలి ఉన్నాడు నా భర్త అప్పుల బాధతో మనస్తాపం చెంది నర్మల డ్యామ్ లో పడి ఆత్మహత్య చేసుకుని చనిపోయినాడు అని మృతుని భార్య తెలుపగా ఇట్టి మరణం పై ఎస్సై శివకుమార్ దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## సమాజంలో స్త్రీల పాత్ర కీలకం

### లయోలా స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ జోసెఫ్



**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 16 (జనంసాక్షి)** సమాజంలో స్త్రీల పాత్ర కీలకం అని లయోల స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ జోసెఫ్ అన్నారు. కరీంనగర్ నగరంలోని లయాల కళాశాల ప్రాంగణంలో ఫాతిమా నగర్ అడోరేషన్ సొసైటి అధ్వర్యంలో కుట్లు, కంప్యూటర్, బ్యూటిషన్ లలో శిక్షణ పొందిన యువతులకు, మహిళలకు 106 మందికి సర్టిఫికేట్, 68 కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఫాదర్ జోసెఫ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి సత్తా చాటాలని, మహిళ శక్తి చాలా గొప్పదని తెలిపారు. మహిళలలో సహనం ఎక్కువని సమాజంలో స్త్రీల పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. ఇల్లాలు చదువు ఇంటికి వెలుగని, అందరు విద్యను అభ్యసించి ఉన్నత స్థానంలో కుటుంబాలను నిలుపాలని ఆకాంక్షించారు. నేర్చుకున్న శిక్షణా, ఎంచుకున్న రంగం ఏదైనా అందులో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాల్లో సత్తాచాటాలన్నారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రాజెక్ట్ డైరెక్టర్ సిస్టర్ ప్రీతా మాట్లాడుతూ మహిళాలు ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం తమ సంస్థ ఉద్యేశ్యం అన్నారు. ప్రస్తుతం తమ సంస్థ ద్వారా కంప్యూటర్ శిక్షణ, బ్యూటీషన్, టైలరింగ్ తదితర శిక్షణా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. నేర్చుకున్న నైపుణ్యంతో సమాజంలో మీకంటూ ఓక ప్రత్యేక గుర్తింపు పొందాలని సూచించారు. సమాజంలో విద్య ముఖ్యమైందని వీలైతే ఉన్నత విద్య అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ పీతా, సఖీ సెంటర్ అడ్మనిస్ట్రేటివ్ లక్ష్మీ, ప్రాజెక్టు కో -ఆర్డినేటర్ సిస్టర్ దీప్తి, సిస్టర్ నవ్య, సిస్టర్ వేలంగిని, సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రూప, స్రవంతి, రమేష్, మౌనిక, పద్మ, సరిత, జమున, 250 మంది మహిళలు పాల్గొన్నారు.

## ఓవర్ మాన్లకు వెబ్ కౌన్సెలింగ్

**గోదావరిఖని, జనం సాక్షి:**రామగుండం ఏరియా -1 అండర్ గ్రౌండ్ పని చేయు ఓవర్ మెన్ లకు వెబ్ కౌన్సిలింగ్ కార్యక్రమంస్థానిక టిటిసిలో రామగుండం ఏరియా -1 పరిధి జిడికె.1 అండ్ 3 ఇంక్లైన్, 2 అండ్ 2ఎ ఇంక్లైన్, 11 ఇంక్లైన్ నందు భూగర్భ గనులలో పనిచేయు ఓవర్ మెన్ లకు ఉపరితల గనులు ఒపన్ కాస్ట్ గనులలో పని చేయుటకు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగినది. ఇట్టి కౌన్సిలింగ్ కు 54 మంది దరఖాస్తు చేసుకోగా 51 మంది హాజరుయినారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-1 కమిటి సభ్యులు అంజనేయ ప్రసాద్ ఇంచార్జ్ యస్.ఓ.టు.జియం ముఖ్య అతిథిగా హాజరై కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భముగా అంజనేయ ప్రసాద్ గారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఉద్యోగం మరియు దాని ఆవశ్యకత గురించి తెలియజేస్తూ ఉపరితల గనులలో ఖాళీలను పూరించుటకు ఓవర్ మెన్స్ అనారోగ్య సమస్యలు వివిధ కారణములతో భూగర్భ గనులలో పనిచేయలేని దరఖాస్తులు పెట్టుకున్న వారిని ఉపరితల గనులలో పని చేయుటకు ఓవర్ మెన్స్ బదిలిల గురించి ఈ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు ఎజియం ఐ.ఇ అంజనేయులు, పర్సనల్ మేనేజర్ రవిందర్ రెడ్డి,అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పంట రుణాలు వెంటనే మంజూరు చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (జనం సాక్షి)** వ్యవసాయ రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక పంట రుణాలు లక్ష్యానికి అనుగుణంగా, ఎక్కువగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జూన్ త్రైమాసికం అంతమయ్యే జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని రైతులకు స్వల్ప, దీర్ఘ కాలిక ఋణాలు మరింత ఎక్కువగా మంజూరు చేయాలని అన్నారు. సూక్ష్మ, మధ్య కాలిక ఋణాలు మంజూరు చేయాలన్నారు. ఇతర ప్రాధాన్యత ఋణాలు అయినటువంటి విద్యా ఋణాలు, ఇంటి ఋణాలు, సామాజిక మౌలిక సదుపాయాల ఋణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. గ్రామీణ, పట్టణ మహిళా సంఘాలకు లక్ష్యానికి అనుగుణంగా ఋణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. బ్యాంకు లింకేజీ మొండి బకాయిలు ఒక ప్రణాళికాబద్ధంగా సమీక్షించి వసూళ్లు చేయాలని గ్రామీణాభివృద్ధి, పట్టణ అధికారులకు సూచించారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల లబ్ధిదారులకు గతంలో సబ్సిడీ మంజూరు అయి బ్యాంక్ ఖాతాలలో జమ అయిన లబ్ధిదారుని యూనిట్లను యుద్ధప్రాతిపదికన గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. వివిధ కారణాల వలన దేవునిపల్లి, వాజిద్ నగర్, మిర్జాపూర్, కామారెడ్డి గంజ్ నిజామాబాద్ జిల్లా కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచి లను కామారెడ్డి, బిచ్కుంద, బీర్కూర్, కామారెడ్డి బ్రాంచీలలో విలీనం ప్రక్రియ గురించి సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్.బి. ఐ. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏం. జడ్. రెహమాన్, నాబార్డ్ డి.డి.ఏం. ప్రవీణ్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రవికాంత్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా షెడ్యూల్ సంక్షేమ శాఖ అధికారిని రజిత, వివిధ శాఖల అధికారులు, 23 బ్యాంకులకు సంబంధించిన ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో దేశాయి బీడీ కంపెనీ ముట్టడి

### రెండు గంటల పాటు కార్మికులతో భారీ ధర్నా దిగివచ్చిన యాజమాన్యం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (జనం సాక్షి)** దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యం కార్మికుల నుండి సంవత్సరానికి 20 కోట్ల రూపాయలను వసూలు చేస్తున్నందుకు నిరసనగా దేశాయ్ బీడీ కంపెనీ ముందు బుధవారం భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. రెండు గంటల పాటు జరిగిన ఆందోళన కు యాజమాన్యం దిగవచ్చి చర్చలకు పిలిచింది. .పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనను సద్దుమణిగించే ప్రయత్నం చేశారు. ఎంతటికి కార్మికులు వినకపోవడంతో దేశయీ బీడీ యాజమాన్యం వచ్చి చర్చలకు పిలిచి సమస్యను పరిష్కారం అయ్యేలా చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన తాత్కాలికంగా విరమించారు. ఈనెల 23న చర్చల ద్వారా సమస్య పరిష్కారం చేద్దామని యాజమాన్యం ప్రకటించింది. ఈ సందర్భంగా బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమ జిల్లా అధ్యక్షులు కందూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇప్పటికే కంపెనీ యాజమాన్యం ఎన్నడు లేని విధంగా జిల్లాలో 20 జీబులు వేసుకొని అన్ని కారా?నాలు తిరుగుతూ కార్మికుల నుండి వసూలు చేసిన 20 కోట్ల రూపాయలు తిరిగి ఇవ్వాల్సి వస్తుందని ధర్నా కార్యక్రమానికి పోవద్దు అని కార్మికులను భయభ్రాంతులకు గురి చేసిన భారీ సంఖ్యలో కార్మికులు వచ్చి విజయవంతం చేశారని అన్నారు.. దేశాయ్ కంపెనీ యాజమాన్యం కార్మికుల నుండి ప్రతి 1000 రూపాయలకు పది రూపాయల చొప్పున అన్యాయంగా వసూలు చేస్తుందని కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు.మొత్తం 52 సెంటర్లలో సుమారు 100 కోట్లకు పైగా అవినీతికి కార్మికుల డబ్బును దోచుకున్న దానిలో దేశాయి బీడీ యాజమాన్యం ఉన్నదని దీని మీద రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉన్నత స్థాయి విచారణ జరిపి నిజాలు బయటపెట్టి కంపెనీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా శాంపిల్ బీడీ ల పేరుతో రోజుకు 400 బీడీలు వసూలు చేస్తున్నారని వెంటనే అది ఆపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కురుకురే ప్యాకెట్లను కార్మికులను ఇష్టం లేకున్నా కొనమని బలవంతం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున కార్మికులను ఐక్యం చేసి మరోమారు దేశాయి బీడీ కంపెనీ ముందు పెద్ద ఎత్తున ఆందోళన దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు బాలమణి, ఎస్ వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు, అరుణ్ ,శ్రీహరి రాణి, భాగ్యమ్మ, రేణుక, లక్ష్మి, ,ప్రేమ, లత, జ్యోతి, సత్యం, ,రాజనర్సు, వాణి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన డీఈవో

జమ్మికుంట, అక్టోబర్ 16 (జనం సాక్షి):జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు బుధవారం జమ్మికుంట ఉన్నత పాఠశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్పతి ప్రమేల ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థులకు షూస్ ఇప్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా ప్రతిరోజు షూస్ ధరించి పాఠశాలకు హాజరుకావాలని సూచించారు. పిల్లలు క్రమశిక్షణలో భాగంగా ప్రతి రోజు షూస్ ధరించడంలో ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



## గోడ పోస్టర్ ఆవిష్కరణ

**రామగుండం, జనం సాక్షి:**ఈ నెల 20వ తేదీన హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న టీయూసీఐ లో.ఐఎఫ్టీయు విలీన సభను జయప్రదం చేయాలనీ కోరుతు బుధవారం. అంతర్గం మండలంలోని ఎగ్లాస్పూర్ గ్రామంలో నాయకులు గుమ్మడి వెంకన్న ఆధ్వర్యంలో గోడ పోస్టర్ ఆవిష్కరణ చేసారు. ఉదయం 10 గంటలకు ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్ ) మాస్ లైన్ ప్రజాపంత డివిజన్ నాయకులు తీగుట్ల రాములు. బర్పటి రాజయ్య. తీగుట్ల కిషన్. మల్లేష్. లింగన్న. రంగన్న తదితరులు పాల్గొన్నారు